RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



8లో

## పార్క్ స్థలానికి వీడిన చెర



8లో

## రాజన్న హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షలు

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :25 శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in

# మరణ ప్రయాణం

## 19 మంది ప్రయాణికుల సజీవ దహనం

కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు-చెట్లమల్లాపురం మధ్య 44వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున మంటల్లో కాలిపోతున్న బస్సు

కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.



- కర్నూలు శివారులో ఘోర రోడ్డు ప్రమాదం
- ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- బైక్‌ను ఈడ్చుకుపోవడంతో చెలరేగిన మంటలు
- నడిరోడ్డుపై నిలువునా తగలబడిపోయిన బస్సు
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా దుర్ఘటన
- ద్విచక్రవాహనదారుడూ దుర్మరణం
- డ్రైవర్ నిర్లక్ష్యమే వారికి మరణశాసనం

2లో

బస్సు ఆపి ఉంటే ప్రమాదం తప్పేది బస్సు బైక్‌ను ఢీకొట్టిన వెంటనే నిలిపేసి ఉంటే అసలు ప్రమాదమే జరిగేది కాదు. బైక్‌పై ప్రయాణించే శివశంకర్ మాత్రమే చనిపోయేవాడు. అయితే, ప్రమాదం తమపైకి రాకుండా ఉండేందుకు డ్రైవర్ లక్ష్మయ్య బస్సును అదే వేగంతోనే నడిపాడు. దీంతో బైక్ బస్సు కింద ఇరుక్కుపోవడం, 300 మీటర్ల మేర రోడ్డుకు రాపిడికి గురై పెట్రోలు ట్యాంకు పగలడం, మంటలు చెలరేగి బస్సుకు వ్యాపించడంతో పెను ప్రమాదం సంభవించింది. -మనసాక్షి

ఏసీ స్లీపర్ బస్సు బయటంతా ముసురు వెచ్చగా దుప్పట్లు కప్పుకొని గాఢనిద్రలో ఉన్నారు ప్రయాణికులు కానీ అదే ఆఖరి నిద్ర అవుతుందని.. తమ జీవితం కాసేపట్లో ముగిసిపోతుందని ఆ క్షణం వారెవ్వరికీ తెలియదు వాయువేగంతో దూసుకుపోతున్న బస్సులో చెలరేగిన మంటలు.. తప్పించుకునే దారిలేక ప్రయాణికుల ఆర్తనాదాలు మాటలకందని విషాదానికి సాక్ష్యాలుగా మిగిలాయి 19 మంది నిండు ప్రాణాలు నిలువెత్తు మంటల్లో బూడిదయిపోయాయి

# మున్సిపాలిటీలకు రూ.2,780 కోట్లు



- నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2,432 పనులకు ఆమోదం.. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు..
- కొత్త మున్సిపల్ కార్పొరేషన్లకు రూ.30 కోట్లు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని సీఎం ఆదేశం

హైదరాబాద్: ,మనసాక్షి:రాష్ట్రంలోని మున్సిపాలిటీ ల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభు త్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఒకే సారి రూ. 2,780 కోట్లు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులను తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మున్సిపాలిటీలు, కొత్తగా ఏర్పాటైన కార్పొరేషన్లలో ఖర్చు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు .మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ రూ.2,780 కోట్లతో చేపట్టే మొత్తం 2,432 పనులకు సీఎం ఆమోద ముద్ర వేశారు. ఈ పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాలని, వచ్చే ఏడాది మార్చి నాటికి కచ్చితంగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పురపాలక శాఖ కూడా ముఖ్యమంత్రి వద్దే ఉన్న విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ స్థానిక సంస్థలకు ఎన్నికలు ముగిసిన వెంటనే పురపాలక ఎన్నికలు కూడా నిర్వహించనున్న నేపథ్యంలో భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ ఏరియాగా పరిగణిస్తున్న నేపథ్యంలో.. జీహెచ్‌ఎంసీ, చుట్టుపక్కల వాటికి మినహా అన్నింటికి ఈ నిధులు వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.

**ప్రాధాన్యతా క్రమంలో పనులు..**

ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతోపాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలన్నింటిలో అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో పొందుపరిచిన నగరాభివృద్ధి నిధులతోపాటు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (%UIDF%) నుంచి ఈ నిధులను మంజూరు చేశారు. ప్రాధాన్యత క్రమంలో ఈ నిధులను ఖర్చు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, వర్షపు నీరు, మురుగు నీటికి డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, చెరువులు, కుంటల్లో కాలుష్య నివారణ, డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కల్వర్టులు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణ పనులకు ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది.




8లో

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు



## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్:,మనసాక్షి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

## నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతిపై ప్రశ్నించని మోడీ మేము అధికారంలోకి వస్తే అవినీతిరహిత పాలన ఇస్తాం మోడీ జంగల్ రాజ్ వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం

8లో





## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా

- నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి
- బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు

**హైదరాబాద్:,మనసాక్షి:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు.

# ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

## పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు పొందాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 24,మన సాక్షి:**



జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాలహోహోద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం 400 చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగిచుకోవాలని తెలిపారు.
నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని, అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు లను, టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్హరెడ్డి, ఎమ్మార్వో వినోద్ కుమార్,ఎంపీడీవో శంకర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

## ఎకరానికి పంట నష్టం రూ:30 వేలు ఇవ్వాలి

## నేలకొరిగిన వరి పంట పొలాలను పరిశీలించిన జూలకంటి



**మిర్యాలగూడ,అక్టోబర్ 24,మన సాక్షి:**

ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ:40 వేలకు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు.గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి రూ:30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి



**నల్లగొండ,అక్టోబర్ 24,మన సాక్షి:**

కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు డివిజన్ అధ్యక్షులు ఆర్ కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండలోని రైల్వే క్వార్టర్స్ నూతన బ్రాంచ్ భవనం ప్రారంభించి,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలో నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేయాలని, బ్యాక్లాగ్ పోస్టులను నింపాలన్నారు. నూతన పి ఆర్ సి న వెంటనే అమలు చేయాలని కోరారు. రైల్వేలో అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రైల్వేలో ఎస్సీ, ఎస్టీల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నల్గొండ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు బి జానయ్య, ఎస్ రాజు, కోశాధికారి లింగా నాయక్, నాయకులు శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల,అక్టోబర్ 24,మన సాక్షి:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటది వెంట ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి,రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా,పీఓటీలకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ,క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సకాలంలో సర్టిఫికెట్లు ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో వినోద్ కుమార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం

**జగిత్యాల,అక్టోబర్ 24,మన సాక్షి:**



పోలీస్ అమరవీరుల సంస్మరణలో బాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆద్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంలతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన చేసిన వారికి డిఎస్పి చేతుల మీదుగా పండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ఈ రక్తదాన శిబిరాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్,ఎస్.ఐలు చిరంజీవి ,శ్రీధర్ రెడ్డి , జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి




**ఖమ్మం జిల్లా,అక్టోబర్ 24,మన సాక్షి:**

రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా,ఎంపీటీసీ, జడ్పిటిసి, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

## 4 అంశాల పై వినతిపత్రం సమర్పణ

**ఖమ్మం జిల్లా అక్టోబర్ 24,మన సాక్షి :**



ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా, ఖమ్మం-ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

# ఉన్నత విద్య..భవిష్యత్తుకు బాటలు

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 24,మన సాక్షి:**



పిఎం పోషణ్ ' పరిశీలనలో భాగంగా కథలాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యల పట్ల శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భోజనం నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులను ప్రభుత్వ ఆదేశానుసారం మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు. పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు . విద్యాలయం చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన తీరు పట్ల కొన్ని విషయాలను ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, డిఈఓ కే. రాము, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్, ఎంఈఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ గో వధశాలలను వెంటనే మూసివేయాలి

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 24, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన నిరసన కార్యక్రమం నిర్వహించారు. గోసంరక్షకులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా పోచారంకు చెందిన గోరక్ష క్ ప్రశాంత్ సింగ్ పై అలియాస్ (సోనూ సింగ్) పై కొంతమంది పశువుల వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా చంపేందుకు కుట్రలో భాగంగా యానంపేట సమీపంలోని ఓ నిర్మానుష్య వెంచర్ లోకి తీసుకువెళ్లి ప్రశాంత్ సింగ్ పై దుండగులు కాల్పులు జరపడాన్ని నారాయణపేట విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, గోరక్ష ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు. గోసంరక్షకుని పై తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తికి మొదట తుపాకీ ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై దర్యాప్తు చేయాలన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీసేలా ఎవరు కుట్రలు చేసిన సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా కొనసాగుతున్న గోవదశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ గో రవాణాను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి భట్టడ్ , కడుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రావణ్, అనంత్ రెడ్డి, ఎలక్ట్రిసిషియన్ సందీప్, ఉమా, వరలక్ష్మీ , భీమేష్, వెంకోబా , రవి, వెంకటప్ప,వెంకటేష్, చరణ్, సురేష్, అనిల్, ఎం. ఆకాష్, సాగర్, శివ, మూర్తి, విజయ్, కిషోర్, అవుటి భరత్, శీను, అరవింద్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# వేధిస్తున్న కూలీల కొరత..పత్తి రైతు చిత్తు..!

**వెల్దండ ,అక్టోబర్ 24,మన సాక్షి:**

ఎంతో కష్టపడి పత్తి పంటను కాపాడుకుంటే చేతికందే సమయంలో రైతులను కూలీల కొరత వేధిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయారు. ఒకపక్క కురిసిన వర్షాలతో కుదేలవుతుంటే మరోపక్క కూలీల కొరత వేధిస్తుంది. మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో 9 ఏఈఓల క్లస్టర్లు ఉన్నాయి. ఆయా క్లస్టర్ పరిధిలో దాదాపు 21,687 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. కూలీల కొరత ఉండడంతో ఒక్కొక్కరికి రూ 500 చెల్లిస్తున్నా కూలీలు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన బండ్ల లక్ష్మయ్య 10 ఎకరాలలో పత్తి సాగు చేశానని కూలీల కొరత ఉండడంతో పత్తి తడిసి చేనులోనే మొలకెళు తుందని ప్రభుత్వం తమను ఆదుకొని పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు.



# బాల్య వివాహాలు లేని గ్రామాలుగా మార్చాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్,అక్టోబర్ 24, మన సాక్షి:**




నారాయణపేట జిల్లాలోని గ్రామాలను బాల్య వివాహా రహితంగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, అన్ని లైన్ శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెవిన్యూ, పంచాయతీ రాజ్, పోలీసు శాఖతో పాటు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్, ఐసిపిఎస్, డిహెచ్ఈడబ్ల్యూ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నివారించాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలోని మద్దూరు, దామరగిద్ద ధన్వాడ, మరికల్, ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల్లో నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలను ఆయా మండలాల అంగన్ వాడీ సూపర్ వైజర్ల ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు సూపర్ వైజర్లు తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా చెప్పక పోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో రావాలని, ఏదో కాలక్షేపానికి వచ్చినట్టు వస్తే ఎలా అని నిలదీశారు. కొన్ని మండలాలలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయక పోవడం పై ఆయా పోలీసు అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. సూపర్ వైజర్లు సరైన సమాచారం ఇవ్వకుండా, సరైన పేర్లు రాయకుండా ఫిర్యాదు చేస్తున్నారని, అన్ని వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచిస్తే మళ్ళీ పోలీసు స్టేషన్ కు రావడం లేదని ఒకరిద్దరు పోలీసు అధికారులు కలెక్టర్ కు తెలిపారు.సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు స్టేషన్ ల వారీగా గత 2023 నుంచి 2025 వరకు నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలు, వాటి పురోగతిని క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, ఆర్డీఓ రామచంద్ర నాయక్,డిసిపివో కరిష్మా, అన్ని మండలాల తహసీల్దార్లు,ఎంపీడీలు, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు



**శేరిలింగపల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**

చందానగర్ డివిజన్‌లోని వేమన రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ దంపతులు మంజుల రఘునాథ్,రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన రెడ్డి కాలనీలో నూతనంగా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం కాలనీ వాసుల సమిష్టి కృషితో నిర్మాణం చేపట్టారని అభినందించారు.ఈ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశాలు, కాలనీ అభివృద్ధికి నివాసితుల సంక్షేమానికి ఈ నూతన కార్యాలయం కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి



**కామారెడ్డి,అక్టోబర్ 24,మన సాక్షి:**

మహిళలు గ్రామ సంఘం రుణాలు సద్వినియోగం చేసుకోని, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని డిఆర్ డి ఓ సురేందర్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని ,బిబిపేట్ రోడ్డు ప్రాంతంలో మహిళా సంఘం సభ్యురాలు అపిజా హొటల్ ను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోని ,అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు. అనంతరం మండల సమైక్య కార్యాలయం భవనంలో, సేర్ప్ కార్యక్రమాల శిక్షణ సందర్భంగా సీఎం టిసి కేంద్రాన్ని పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ , సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కిరువైపులా మొక్కలు తొలగింపు



**వెల్దండ ,అక్టోబర్ 24, మన సాక్షి :**

వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం నుండి గొల్లోని పల్లి రహదారికి ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన వాహనదారులకు ప్రమాదకరంగా ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్టిలో పెట్టుకొని జెసిబి సహాయంతో తన సొంత ఖర్చులతో కుప్పగండ్ల మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ చెట్లను తొలగించారు. బీఆర్ఎస్ నేత సేవా దృక్పథంతో స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగయ్య గౌడ్, రమేష్, కృష్ణయ్య, జగన్, సత్య నారి, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో పవర్ ప్లాంట్ త్వరలో ప్రారంభించాలి

**సీఎంని కోరిన రామగుండం ఎమ్మెల్యే**



**గోదావరిఖని,అక్టోబర్ 24,మన సాక్షి:**

రామగుండంలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ విద్యుత్ ప్లాంట్ త్వరలో పనులు ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పలు విషయాలపై చర్చించారు.పాత జెన్ కో పవర్ ప్లాంట్ స్థలంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడం వల్ల తాగు, సాగు నీటికి ఎలాంటి కొరత ఉండదని,ఈ విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తద్వారా గ్రామాలకు తాగు నీరు, పంటలు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని,లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు పై చర్చించారు.

## మృతి చెందిన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**గుర్రంపోడు, అక్టోబర్ 24,మన సాక్షి:**



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామం, తేలుకుంట్ల రవి,అయితే ఐతగోని పరమేష్ ఆధ్వర్యంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పలు కుటుంబాలని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు.బొంగరాల సతీష్ ఇటీవల మరణించారని తెలుసుకొని వారి అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా భోజనాలు పంపించడం , స్వయానా వారి గ్రామానికి వెళ్ళి మరీ వారి గృహాన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం, ఐతరాజు రాము ఇటీవల మరణించారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం ,పాలోజు సైదాచారి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయం,పాలోజు బ్రహ్మచారి నీ పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,కొప్పోలు మాజీ ఉప సర్పంచ్ పులకరం కృష్ణ,ఐతగోని పరమేష్ గౌడ్,తేలుకుంట్ల రవి, పోచంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ సత్య నారాయణ, బొంగరాల నరేష్,కోడుమూరు వెంకటరెడ్డి, తూటిపల్లి రామకృష్ణ,నిమ్మల మనోహర్ రెడ్డి, రామాంజనేయులు, నాగబాబు, ఉపేందర్ రెడ్డి,రవి యాదవ్,శ్రీకాంత్, బైరవోని నవీన్, పొలెపల్లి సైదులు, ప్రశాంత్, రామకృష్ణ (ఆర్.కె), పర్వేదుల యల్.ఐ.సి ఆదిరెడ్డి,చామల మధు సూదన్ రెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి,గజ్జల శివారెడ్డి,రమేష్ చారి,సాయి,రవి, ఇస్రం లింగస్వామి,షేక్ అబ్దుల్ కరీం కొప్పోలు యూత్ తదితరులు పాల్గొన్నారు....

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూర్తి చేయాలి

**సూర్యాపేట,అక్టోబర్ 24,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే పథకముల లక్ష్యంను పూర్తి చేసేందుకు, అధికారులు, ఆయిల్ పామ్, డ్రిప్ కంపెనీ సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లోఉద్యాన అధికారులు, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ, సిబ్బంది తో ఆయిల్ ఫామ్ సాగు, ఉద్యాన శాఖ పథకాల పైన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతు లు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంది కావున ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు, ముత్తినేని మహేష్, కట్ట స్వాతి, అనిత ప్రదీప్తి, ప్రమిత , ఆయిల్ ఫామ్ మేనేజర్లు జె హరీష్, శశి కుమార్, ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, అనిల్, ప్రభాకర్, డ్రిప్ కంపెనీ డి సి ఓ లు నర్సింహా అఖిల్, మల్లేష్,అనిల్ ఫీల్డ్ ఆఫీసర్ లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**జగిత్యాల,అక్టోబర్ 24,మన సాక్షి:**



జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణతో ముందు కెళ్లాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులకు సూచించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల ) బి. రాజ గౌడ్, విద్యాశాఖ అధికారి కే.రాము తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతోకూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు.జిల్లాలో 7289 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏంఈవో లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా సమగ్ర శిక్ష కో - ఆర్డినేటర్ లు, ఏపివోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొల్చారం, అక్టోబర్ 24,మన సాక్షి:**



నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. రంగంపేట, రాంపూర్ గ్రామాలకు సంబంధించిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. సంగాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. చిన్నగనాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంకు గురై గాయపడ్డ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అట్టి ప్రమాదంలో మరణించిన మంగళి దుర్గ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోరీ జరుగుతున్న విషయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు అవేర్నెస్ చేయడంలో భాగంగా ప్రతి గ్రామము నుండి 100 మంది సంతకాల సేకరణ చేయాలని తలంపుతో సంగాయిపేట గ్రామము నుండి ప్రచారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి,అశోక్, వెంకట్ గౌడ్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

**సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 24,మన సాక్షి:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నారాయణపురం నుండి మేళ్లచెరువు కు వెళ్లే రోడ్డు అక్కడి నుంచి నెల్లంపాడు గుట్టల పైభాగం వరకు,అటు నుంచి రాచకొండ లోని పెద్దమ్మ గుడి వరకు ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ దాదాపు 12 కిలో మీటర్ల వరకు గుంతలుగా ఏర్పడి వాగులుగా మారడంతో బాటసారులు,వాహనదారులు ప్రయాణం చేసేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఇట్టి విషయం గ్రామస్తులు,రైతులు పార్టీ నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి కి తెలపడంతో తక్షణమే స్పందించి కార్యకర్తలతో కలిసి గుంతలుగా ఏర్పడిన రోడ్లను పరిశీలించారు.తన సొంత నిధులతో గత 15 రోజులుగా జెసిబి యంత్రంతో మరమ్మత్తులు చేయించారు.రైతులు,గిరిజనులు తమ వ్యవసాయ బావుల వద్దకు నడవడానికి వీలు లేకుండా మారిపోయిన రోడ్డును వాహనాలు వెళ్లే విధంగా రోడ్డును నిర్మాణం చేయించడంతో రైతులు గ్రామ ప్రజలు చలమల కృష్ణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు నరసింహ,సినియర్ నాయకులు,చెక్క నరసింహ,బైకని నరేందర్ యాదవ్,మినుగు గోపాల్, బిట్టు,సత్యనారాయణ,చిలువేరు యాదయ్య,అబ్బరగొని వంశీ యాదవ్,నోముల నాగరాజు యాదవ్,వర్దంలింగస్వామి,సిలువేరు వెంకటేష్,నరాల నర్సింహ,దుర్గం వెంకటయ్య ,బీమా నాయక్,ఎడ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలన

**రామసముద్రం,అక్టోబర్ 24,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో డోర్ టు డోర్ యార్బేజ్ కలెక్షన్ గ్రీన్ అంబాసిడర్ ద్వారా చేయించడం జరిగింది . గ్రామంలో పారిశుద్ధ పనులు పరిశీలించి వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. గ్రామ పంచాయతీలో ఉన్న మంచినీటి నీటి ట్యాంకును పరిశీలించి అక్కడ పరిసరాలను శుభ్రంగా గ్రీన్ అంబాసిల ద్వారా చేయించి బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించారు . ట్యాంక్ కింద నీటి నిలువ లేకుండా మట్టిని తోలించి శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి కు తెలియజేశారు . అలాగే పెద్దకురప్పల్లె అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం సమయానికి అందిస్తున్నారా అని అడిగారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీల కోసం పోషకహార పంపిణీ వంటి సేవలు కూడ సక్రమంగా జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్,సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, సి ఆర్ పి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు .

# పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదానం

**సూర్యాపేట,అక్టోబర్ 24,మన సాక్షి:**



పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం శుక్రవారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పోలీసు అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన సికి సెల్ సొసైటీ వారు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఈ శిబిరం లో పోలీసు సిబ్బంది,ఆటో యూనియన్ వారు కలిసి 100 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, ఏ ఆర్ డీస్పీ నరసింహా చారి, సూర్యాపేట డీస్పీ ప్రసన్న కుమార్, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, ఆర్ ఎస్ ఐ లు అశోక్, సురేష్, రాజశేఖర్, సాయిరాం, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ

**రామసముద్రం అక్టోబర్ 24,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం డిఎస్పీ ఎస్. మహేంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిఎస్పీ, సీఐ లకు ఎస్సై డి రమేష్ బాబు పోలీస్ సిబ్బంది సెల్యూట్ చేసి స్వాగతం పలికారు. డిఎస్పీ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా, రౌడీయుజం, అక్రమ మద్యం, గంజాయి ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని డిఎస్పీ హెచ్చరించారు. మండల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడేందుకు.పోలీస్ సిబ్బంది ముందుంటారన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. జనజీవానికి ఆటంకాలు లేకుండా చూసేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలం లోని కర్ణాటక సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక పోలీస్ లను పెట్టామని డిఎస్పీ,సీఐ తెలిపారు. అక్రమ మద్యం, జూదం పై నిఘా ఉంచామన్నారు.కొత్త వ్యక్తుల రాకపోకలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టామని . ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ లపై ఉందన్నారు. పంచాయతీ సచివాలయాల మహిళా పోలీస్ లతో డిఎస్పీ సమావేశం నిర్వహించి గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా మద్యం, కోడిపందేలు, పేకాట నిర్వహిస్తున్నారా మహిళా పోలీస్ లను అడిగారు . ఎక్కడా బెల్ట్ షాపులు, పేకాట, కోడిపందేలు లేవని డిస్పికి మహిళా పోలీసులు తెలిపారు. ఈతనిఖీల్లో సీఐ సత్యనారాయణ తో పాటు ఎస్సై రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్సై డి. రమేష్ బాబు డిఎస్పీ ఎస్ మహేంద్ర కు వివరణ తెలియజేశారు.ప్రతిరోజు మా సిబ్బంది తో కలిసి కర్ణాటక భార్డర్ లో తనిఖీ నిర్వహించడం,పలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రామ ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోరాదని వారికి సలహాలు ఇస్తున్నామని డిఎస్పీ కి తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ మహేందర్, సీఐ సత్యనారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీస్ లు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ కు ఘన సన్మానం



**అనంతగిరి,అక్టోబర్ 24,మన సాక్షి:**

అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిమెట్ల రామకృష్ణ, రెండవసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇరుగు వెంకటేశ్వర్లను ప్రెస్ క్లబ్ కమిటీని బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై జర్నలిస్టులు నిరంతరం పోరాడాలని సూచించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.తప్పనిసరిగా పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అఫ్జల్,మండల నాయకులు పందిరి వీరయ్య, బెల్లంకొండ ఏడుకొండలు,అజ్మీర శ్రీను,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, చార్లెస్, వెంకటరత్నం, జయరాం,యాకోబు,చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ లో ఘనంగా బారడి పోచమ్మ బోనాలు

**కంగ్టి, అక్టోబర్ 24, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో బారడి పోచమ్మ అమ్మవారికి భారీ ఎత్తున మహిళలు బోనాల తీశారు.శుక్రవారం బోనాల పండుగ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, హారతి తదితర పూజలు నిర్వహించారు బారాడి పోచమ్మ బోనాల పండుగకు గ్రామ ప్రజలు తమ పిల్లపాపలతో పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన శోభయాత్రలో డప్పు వాయిద్యాలు హొరు, నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం అమ్మవారికి బోనాలు నైవేద్యాలు సమర్పించి ఒడి బియ్యాన్ని పోసి, పాడి పంటలు బాగా పండి పిల్ల పిల్లాపాపలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.

# డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ పై అవగాహన

**నల్లగొండ,అక్టోబర్ 24,మన సాక్షి:**




పార్కిన్సన్ వణుకుడు రోగం ఫై యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ అలుగోలు రాజేష్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని మనోరం హొటల్లో అవగాహన కల్పించారు.పార్కిన్సన్ వ్యాధి అనేది ఒక ప్రగతిశీల మెదడు వ్యాధని ఇది ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తోందని ఇది ఆల్జీమర్స్ తర్వాత రెండవ అత్యంత సాధారణ న్యూరోడెజెనరేటివ్ పరిస్థితి అన్నారు భారత్‌లో, పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని తెలిపారు. పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని ఇది సామాజిక ఆర్థిక భారాలు పెరిగే అవకాశం ఉందని మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ వ్యాధితో యువకుల సంఖ్య పెరిగిపోతున్నదని పార్కిన్సన్ వ్యాధి ముఖ్యంగా మెదడులో డోపామిన్ అనే న్యూరోట్రాన్స్మిట్టర్ ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఇది శరీర చలనాలను నియంత్రించడంలో సహాయపడుతుందని చెప్పారు. శరీరమంతా వనకడం,మలబద్ధకం, వాసన కోల్పోవడం, నిద్ర సమస్యలు, మెమరీ సమస్యలు, మూత్ర సంబంధిత సమస్యలు, రక్తపోటు మార్పులు నొప్పి లక్షణాలు అన్నారు.

# రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు శరణ్య ఎంపిక

**మదనపల్లె టౌన్, అక్టోబర్ 24, మన సాక్షి:**



రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థిని పి.శరణ్య ఎంపికైందని స్కూల్ చైర్‌పర్సన్స్ అమృత, శ్రీదేవి తెలిపారు. శుక్రవారం స్కూల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 23న శ్రీ కాళహస్తిలో జరిగిన ఉమ్మడి చిత్తూరుజిల్లా ఎస్‌జీఎఫ్ అండర్%-%17 బాలికల బాడ్మింటన్ సెలక్షన్స్‌లో పి.శరణ్య రెండోస్థానం దక్కించుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడంపై ప్రిన్సిపల్ షహనాజ్‌ఖాన్, పీఈటీలు మహమ్మద్ అలీ, భానుప్రకాష్, రవి, జతీష్, షబ్నం తదితరులు విద్యార్థిని శరణ్యకు అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

**అర్వపల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**



రైతులకు ఇబ్బందులుగలకుండా, రికార్డులను, సక్రమంగా అమలు చేస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని మండల తాహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు నిర్వాహకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలో ఇప్పటివరకు 26 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఐకెపి ,పిఎసిఎస్, న్ డి సిఎస్, ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీటి సౌకర్యం, టెంట్ సౌకర్యం, కల్పించాలని అన్నారు. కొనుగోలుదారులను వరుస క్రమంలో నమోదు చేసుకున్న అనంతరం ధాన్యం కంటాలు పెట్టాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు పంపాలని అన్నారు. ధాన్యంతో పాటు రైతు కు సంబంధించిన పత్రాలను తీసుకొని వెంటనే కంప్యూటర్ చేయాలని అన్నారు. ఎ లాంటి అవకతవకులకు పాల్పడిన కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరునగరు గోపి, ఏపీఎం రాంబాబు, సంఘ బంధం నాయకులు, మహిళా సంఘం నాయకులు, కొనుగోలు దారులు నిర్వాహకులు పాల్గొన్నారు

# 26న హలో శ్రీనివాస్..ఆత్మీయ సమ్మేళనం

**మిర్యాలగూడ,అక్టోబర్ 24,మన సాక్షి:**




కరీంనగర్ నగరంలో ఈనెల 26 (ఆదివారం) రోజున "శ్రీనివాసు" ఒకే పేరు గల వ్యక్తుల ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఊట్కూరి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ మల్కాపూర్ రోడ్డు పివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారని తెలంగాణ హొటల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్), సీనియర్ జర్నలిస్ట్ రంగా శ్రీనివాస్ లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో నివసించే శ్రీనివాస్ అనే ఒకే పేరు గల వ్యక్తుల మహాకలయిక ను భారీ స్థాయిలో ప్రపంచ రికార్డును సృష్టించాలనే సంకల్పంతో శ్రీనివాస్ పేరు గల వారందరూ ఐక్యతతో తమవంతుగా కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి గ్రూప్ హలో శ్రీనివాస్ అనేది విశిష్టమైన ఐక్యతకు ప్రతీక అని వేలాది మంది శ్రీనివాస్ లతో జరగనున్న సమావేశం ద్వారా మన సామాజిక, సంస్కృతిక ఐక్యతకు గ్లోబల్ గుర్తింపు దక్కించుకుంటామని వారు పేర్కొన్నారు. హలో శ్రీనివాస్ చలో కరీంనగర్ పేరిట భారీ మహాసభ జరగనుందని, శ్రీనివాస నామ మహిమను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం వేలాది మందితో జరగనుందని వారు అన్నారు. శ్రీనివాసుల ఏకతా సామాజిక సేవా ప్రతిజ్ఞ రక్తదాన శిబిరాలు సంస్కృతి కార్యక్రమాలు శ్రీనివాస నామధేయం అనే భావనను ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారని వారు తెలిపారు. శ్రీనివాసులు కలిసినప్పుడు ఆధ్యాత్మిక శక్తి సామాజిక సేవ ఉత్సాహం మన తెలుగు సంస్కృతికి గౌరవం ఒకే వేదికపై ప్రతిపలిస్తుందని, శ్రీనివాస్ సుల కలయిక మన అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈనెల 26న కరీంనగర్ లో జరిగే కార్యక్రమానికి ప్రతి శ్రీనివాస్ పేరు గల వ్యక్తి తప్పనిసరిగా హాజరై ఈ చారిత్రక రికార్డు సృష్టిలో భాగస్వామి కావాలని వారు కోరారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అర్వపల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**

ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రావాలంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించాలని పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కేంద్రంలో దొడ్డు ధాన్యం, సన్నధాన్యం, రెండు రకాలు కూడా కొనుగోలు చేస్తావని అన్నారు. కొనుగోలు చేసిన తర్వాత గన్ని బ్యాగులకు విభిన్న రంగులతో కూడిన కుట్లు వేస్తారని అన్నారు. దళారుల మాటలు నమ్మి ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో మేడబోయిన రామస్వామి, మహేందర్, డైరెక్టర్ బెల్లి యాదగిరి, తుక్కల సోమేశ్వర్ రెడ్డి, రైతులు, నరసయ్య లింగయ్య శేఖర్ మల్లయ్య జంపన్న ఎల్లయ్య రామలింగం జాని ఉమేష్ వీరయ్య మహేష్ గురుమూర్తి నాగరాజు శివ హమాలీ సిబ్బంది పాల్గొన్నారు.

# పిన్ని కూతురిని గర్భవతి చేసిన అన్న

## - 21 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**నల్లగొండ అక్టోబర్ 24,మన సాక్షి:**

తల్లిదండ్రులు చనిపోయారని తలదాచుకోవడానికి పెద్దమ్మ ఇంటికి వచ్చిన బాలికను ఆమె కొడుకు వావి వరసలు మరిచి అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేశాడు. ఈ సంఘటన జూన్ 9 2021న చోటుచేసుకుంది. వివరాలకెళ్తే వివరాలు వెళ్తే కట్టంగూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు చనిపోవడంతో తలదాచుకోవడానికి నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడలో ఉంటున్న తన పెద్దమ్మ ఇంటికి వచ్చింది ఆమె పెద్దమ్మ మున్సిపాలిటీ స్వీపర్ కావడంతో తెల్లవారుజామున నాలుగు గంటలకే విధులకు వెళ్లిపోయేది ఒంటరిగా ఉన్న బాలికను సోదరుని వరుస అయ్యే నగేష్ ఆ బాలికపై అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు దీంతో ఆ బాలిక అక్కడి నుండి నార్కట్పల్లి మండలంలోని కాజా కుంట లో ఉండే తన మేనత్త ఇంటికి వెళ్ళింది అక్కడ మేనత్త బాలిక లక్షణాలు చూసి అనుమానంతో ప్రశ్నించగా నల్లగొండలో తన పెద్దమ్మ ఇంటిలో ఉండే నగేష్ తనపై అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని తెలిపింది.మేనత్త వెంటనే నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే కోర్టులోవాయిదాలు పడుతూ పడుతూ శుక్రవారం జడ్జి సంచలనమైన తీర్పునిచ్చింది బాలిక గర్భానికి కారణమైన నగేష్ కు 21 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 25వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది జరిమానా చెల్లించని పక్షంలో మరో సంవత్సరం జైలు శిక్షను ఖరార్ చేసింది అలాగే ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయలను బాలిక చెల్లించాలని తీర్పులో ఆదేశించారు కాగా. సరైన సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టిన నిందితునికి శిక్ష పడేలా చేసిన పి పి వేముల రంజిత్ కుమార్ దర్యాప్తు అధికారినీ.సురేష్ అప్పటికి వన్ టౌన్ సిఐ బాలగోపాల్ ప్రస్తుత డిఎస్పి శివరాం రెడ్డి ప్రస్తుత సీఐ రాజశేఖర్ రెడ్డి భరోసా అధికారి కల్పన అనుసంధాన అధికారులు నరేందర్ మల్లికార్జున్ లను ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.

# క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

**అర్వపల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**



మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలు, శివారు గ్రామాలు, తండాలలో కూడా క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోడూరులో నిర్ధారణ అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. దీర్ఘకాలికంగా దగ్గుతో, మధుమేహంతో, బాధపడుతున్న వారు, బరువు తగ్గినవారు, తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు, క్షయ వ్యాధి ని నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చుక్కయ్య, నాగమ్మ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుర్రంపోడు, అక్టోబర్ 24, మన సాక్షి:**

గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో యువకులు గత ఆరు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. ఇటీవల 25 రోజుల క్రితం ఆ గ్రామ యువకుడు ఆవుల నరేష్ మరణించడం జరిగింది. అతనికి పెళ్లయి ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. అతను చనిపోవడంతో చామలేడు గ్రామ యువకులు, స్నేహితులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, శుక్రవారం రోజున 37000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రామ యువకులు ఆపద అంటే చాలామంది ముందుకు వస్తున్నారు. వీళ్లు చేసిన సహాయాలు చాలా ఉన్నాయి. గుర్రంపోడు మండలానికి చెందిన శేఖర్ అనే యువకుడు గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదం లో చనిపోవడంతో అతని భార్య కి 45000 వేల రూపాయలు, కరోనా టైంలో శివ చామలేడు గ్రామ యువకుడు కరోనాతో చనిపోవడంతో, అతని తల్లికి 90000 వేల రూపాయలు, పిట్టగూడం గ్రామానికి చెందిన కట్ట ఇస్తారు అనారోగ్యంతో చనిపోవడంతో అతను భార్య సైదమ్మకి క్లాస్మేట్స్ 40000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వారిలో చామలేడు గ్రామానికి చెందినవారు కూడా ఉన్నారు. దాము యాదయ్య కుటుంబానికి 35 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.



# అకాల వర్షం..అన్నదాతలకు తీవ్ర నష్టం..!

## నేలకొరిగిన వరి పంట పొలాలు

## కౌలు రైతులకు తప్పని కష్టాలు

**మిర్యాలగూడ/వేములపల్లి,మన సాక్షి:**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో ఒక్కసారిగా నేలపాలయ్యాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని పంట పొలాలు ఈదురుగాలికి పూర్తిగా దెబ్బతిన్నాయి.చేతికి అందిన పంట నేలకొరకడంతో ఏ రైతులు మందలించిన కన్నీళ్లే మిగిలాయి. వానాకాలం పంటల పై రైతుల్లో గుబులు నెలకొంది.సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రకృతి సహకరించక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో మరింత గుబులు నెలకొంది.ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని.. పుట్టెడు పెట్టుబడులు పెట్టి కండ్లల్లో ఒత్తులు వేసుకొని పంటలు కాపాడుకుంటూ వస్తున్న రైతులకు వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.ఇప్పటికే ముందస్తుగా నాటు పెట్టిన పంటపొలాలను రైతులు కోత మిషన్ల సహాయంతో పంటను కోసి మిల్లులకు తరలిస్తున్నారు. మరికొన్ని పంట పొలాలు పొట్ట దశలో ఉండగా ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు చేతికందే దశలో ఉన్న పంట పొలాలు నేలకు ఒరుగుతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని శెట్టిపాలెం, రావులపెంట, మొలకపట్నం, కామేపల్లిగూడెం,లక్ష్మీదేవిగూడెం, ఆమనగల్ తదితర గ్రామాల్లోని పంట నష్టం తీవ్రంగా వాటిల్లింది. ఎలాంటి జీవనాధారం లేని వారు వ్యవసాయం పై మక్కువతో కౌలు రైతులుగా మారుతున్నారు. గ్రామాల్లోనే వ్యవసాయ భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. గతంలో కంటే ఈసారి కౌలు రైతులకు కన్నీళ్లు, అప్పులు తప్ప ఏమి మిగిలే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కౌలు రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. ప్రస్తుతం పంట లను చూస్తుంటే కౌలు రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు.

# సదరం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సుందరంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి

**నల్లగొండ,అక్టోబర్ 24,మన సాక్షి.**



ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆధునీకరించిన వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని (సదరం) సుందరంగా తీర్చిదిద్దడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని వికలాంగుల దృవపత్రం జారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కాగా 15 లక్షల రూపాయల వ్యయంతో ఇదివరకు ఉన్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రాన్ని ఆధునికరించడం జరిగింది. వాల్ పెయింటింగ్స్, డాక్టర్లు, రోగులు విడివిడిగా వేచి ఉండేందుకు విభాగాలు, టాయిలెట్లు, కుర్చీలు, ఫ్యాన్లు తదితర సౌకర్యారాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునీకరించిన సదరం శిబిరంలో పనులు చివరి దశకు చేరుకోగా,పనులన్నీ పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్ వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు .డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ ఎం ఓ డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్లు రత్న, స్వప్న, రజని, వినయ్ తదితరు లు పాల్గొన్నారు.

# అయ్యప్పరెడ్డిగూడెం రైతుల ఆవేదన..!

**శంకర్‌పల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**




అంకురా హెూమ్స్ వెంచర్ లో ఉన్న నాళాను రైతుల పొలాలలోకి ఎందుకు మార్చారని ఫతేపూర్ (అయ్యప్ప రెడ్డిగూడెం) కు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలలోకి వెళితే శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప రెడ్డి గూడెం వార్డుకు చెందిన రైతుల భూములు ఫతేపూర్ వార్డ్ శివారులో సర్వే నెంబర్ 24, 25 లో ఉన్నాయి. అదే వార్డులో అంకురా హెూమ్స్ విల్లాలు నిర్మించారు. సర్వే నెంబర్ 24 లో ఉన్న నాలా నక్ష ప్రకారంగా కాకుండా వేరే విధంగా వెంచర్ వారికి అనుకూలంగా మార్చి వెంచర్ వారి భూమిలో ఉన్న నాలాను రైతుల పొలాల్లోకి మార్చారు.ఈనెల తొమ్మిదవ తేదీన గవర్నమెంట్ సర్వేకు అప్లై చేశామని రైతులు చెప్పారు. సర్వేయర్ 22వ తేదీన సర్వే రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. 50 - 60 ఏళ్ల నుండి పొలాల మీద వ్యవసాయం చేసుకుంటున్నామని, ఆస్తి నష్టం కలగకుండా మాకు తగిన న్యాయం చేయాలని రైతులు అధికారులను కోరారు. కార్యక్రమంలో సానిక కృష్ణ, ఆంజనేయులు, సుధాకర్, శేఖర్, శ్రీశైలం,ఆంజనేయులు, రాజ కుమార్, రాములు, లోకేష్ ఉన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**తుర్కపల్లి ,అక్టోబర్ 24,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయినా వరంగల్ రైతు సభ తీర్మానంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అధ్యక్షతన తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జహంగీర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా కింద కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 మాత్రమే రైతు భరోసా వేస్తున్నారని ఇచ్చిన హామీ 15000 వెంటనే అమలు చేయాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర మొత్తంలో 60 శాతం మాత్రమే పూర్తి చేశారని మిగిలిన నలభై శాతం వెంటనే భర్తీ చేయాలన్నారు. రైతులు వానాకాల పంట కోతలు మొదలైనవి కావున అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు సెంటర్లను అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు శత్రు నాయక్, చిన్న చలమయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా , జక్కుల వెంకటేశం గోర్ల రామచంద్రం, పాముల రామచంద్రం, మేకల పాండు, ఆకుల శీను,, గుండబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, కానుగంటి భాను, బొడ్డెల్లి శీను పాల్గొన్నారు..

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

**వెల్దండ,అక్టోబర్ 24, మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలో ఇన్ఫోసిమెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందర నేషనల్ హైవేపై వాహనాలు తనిఖీ చేయుచుండగా ఎంజి కాలనీ తండా కు చెందిన రాత్లావత్ వయసు 33 సంవత్సరాలు అను వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుండగా వెల్దండ పోలీసులు ఆపి టెస్ట్ చేయగా మద్యం సేవించినట్టు నిర్ధారణ అయింది. అనంతరం శుక్రవారం రోజున కల్వకుర్తి జెఎఫ్ సిఎం కోర్టు నందు ప్రవేశపెట్టగా జడ్జి జాడ కావ్య అతనికి ఒకరోజు సాధారణ జైలు శిక్ష విధిస్తూ రూ.600 రూపాయలు జరిమానా విధించారని వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు.

# మారేమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,అక్టోబర్ 24,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన గ్రామదేవత మారేమ్మ ఆలయంలో శుక్రవారం పర్వదినం రోజున ఆలయాన్ని మామిడి, వేపాకుతో తోరణాలు కట్టి ఆలయ శుద్ధి చేసిగ్రామ దేవత మారేమ్మ కి పలురకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణ చేసి నూతన వస్త్రాలు పెట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చన లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి అమ్మ వారికి పొంగల్ నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి శీనప్ప భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి గ్రామ స్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు .

# పార్క్ స్థలానికి వీడిన చెర కబ్జా నుంచి కాపాడిన హైడ్రా

హైదరాబాద్: అక్రమ నిర్మాణాల కూల్చివేతలే ధ్యేయంగా హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. పార్కును కబ్జా చేసి.. బై నంబర్లు సృష్టించి సొంతం చేసుకునే ప్రయత్నాలకు హైడ్రా అడ్డుకట్ట వేసింది. కొండాపూర్‌లాంటి ఖరీదైన ప్రాంతంలో ఏకంగా 2000 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా శుక్రవారం కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని రాఘవేంద్ర కాలనీలో పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 2 వేల గజాలను లే ఔట్‌లో చూపించారు. పార్కు స్థలం ఖాళీగా ఉండటంతో అక్రమార్కులు ఆ స్థలాన్ని కబ్జా చేయడంపై దృష్టి పెట్టారు. బై నంబర్లు సృష్టించి 10 ప్లాట్లు చేసేశారు. ప్రతి ఎ÷-లాట్‌లో ఒక షెడ్డు వేశారు. దీనిపై రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధుల నుంచి ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించారు. పార్కుతో పాటు.. కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలంగా నిర్ధారించారు. రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను శుక్రవారం తొలగించారు. ఆ వెంటనే ఫెన్సింగ్ వేసి పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటుచేశారు. ఈ పార్కు స్థలం విలువ దాదాపు రూ. 30 కోట్ల వరకూ ఉంటుందని పేర్కొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షలు




వేములవాడ: రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం భారీగా వచ్చింది. 36 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షల 35 వేల 165రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. 124 గ్రాముల బంగారం, 10 కిలోల 500 గ్రాముల వెండి వచ్చినట్లు వెల్లడించారు.ఆలయ ఓపెన్ స్లాబ్ లో పోలీసు భద్రత నడుమ అధికారులు, సిబ్బంది హుండీ ఆదాయం లెక్కించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలివస్తారు. ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. కోడె మొక్కులు చెల్లిస్తారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్?రెడ్డి 2024 నవంబర్? 20న శంకుస్థాపన చేశారు. తొలి విడతలో రూ.76 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు జరుగుతున్నాయి. అలాగే మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రూ.42 కోట్ల నిధులతో 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారు.

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు




హైదరాబాద్:జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.
పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# రైతన్న కంట కన్నీరు..దెబ్బతిన్న వరి పంట

**నేలకొండపల్లి,అక్టోబర్ 24,మన సాక్షి:**



ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షం కు దెబ్బతిన్నది. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వరి పంట నేలకు వాలింది. మరో వారంలో వరి కోతకు సిద్ధమవుతున్న తరుణంలో వర్షం రూపంలో రైతుల కష్టం నీటి పాలైంది. మండలంలోని అనంతనగర్ గ్రామానికి చెందిన ఆనం వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాల తో పాటు మరో రెండు ఎకరాలు కౌలు కు తీసుకుని వరి సాగు చేశాడు. పంట కోత దశలో ఎడతెరిపి లేని వానల వలన వరి కంకులు నేలకు వాలింది. అయితే ఆ పంట చేతికి రావటం కష్టమని... తనకు దాదాపు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టినట్లు వాపోయారు. ప్రభుత్వం నేలకు పడిపోయిన వరి పంట పోలాలను పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరారు.

# నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

పాట్నా: నేరాల రేటులో భాజపా పాలిత రాష్ట్రాలే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే. దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.